వ్యాపారాలు పుంజుకుంటాయి. పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వపరమైన ప్రోత్సాహం లభిస్తుంది. అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. రెండవవారంలో శుభకార్యాలలో పాల్గొం టారు. వాహన యోగం. మూడవవారంలో స్వల్పఅనారోగ్యం, స్థానచలన సూచనలు.

## తుల

(చిత్త 3,4 పా॥స్వాతి, విశాఖ 1,2 పా॥)

సమస్యలు వేధిస్తాయి. ఆర్థిక లావాదేవీలు అటూ ఇటుగా ఉంటాయి. ముఖ్యమైన పనులు కాస్త ఆలస్యంగా పూర్తవుతాయి. కుటుంబ సభ్యులతో మనస్పర్థలు, చికాకులు ఏర్పడతాయి. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. స్థిరాస్తి వ్యవహారాలలో చికాకులు, వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగాలలో మార్పులు సంభవం. రుణదాతల వత్తిడులు పెరుగు తాయి. వివాహ ప్రయత్నాలు సాగిస్తారు. కొంత శ్రమానంతరం కార్యక్రమాలు పూర్తికాగలవు.

ఇరుగు పొరుగువారితో మాటపట్టింపులు ఏర్పడతాయి. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఒక ప్రకటనకు స్పందిస్తారు. షేర్ల విక్రయాలు అంతగా లాభించవు. అగ్రిమెంట్లలో జాప్యం. రెండవ వారంలో తీర్థ యాత్రలు, వివాదాలు, చివరి వారంలో పరపతి పెరుగుతుంది. ఆసక్తికరమైన సమాచారం.

## వృశ్చికం

(విశాఖ 4 పా॥, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ రాశివారికి మిశ్రమంగా ఉంటుంది. వ్యవహారాలు అనుకూలించే అవకాశాలు తక్కువ. బాధ్యతలు పెరిగి వత్తిడులకు గురికాగలరు. ఆర్థికపరిస్థితి కొంతనిరాశ కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆకస్మిక ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. మానసిక అశాంతి, చికాకులు తప్పకపోవచ్చు. రుణాల వేటలో నిమగ్నమవుతారు. విధినిర్వహణలో ఆటంకాలు, వ్యాపారాలలో ఒడిదుడు కులు ఎదురవుతాయి. ఇంటి నిర్మాణాలు నిలిపివేస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వివాహయత్నాలు ముమ్మరం చేస్తారు. ఒప్పం దాలు రద్దుచేసుకుం టారు. వృథా ఖర్చులు పెరుగుతాయి. షేర్ల విక్రయాలు లాభించవు. రెండవ వారంలో ఆలయాలు సందర్శిస్తారు. పెట్టుబ డులు అందుతాయి. మూడవవారంలో ఆరోగ్య, కుటుంబసమస్యలు వ్యవహారాలలో ఆటంకాలు.

## ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా॥)

స్థిర, చరాస్తుల విషయంలో వివాదాలు నెలకొం టాయి. ఇంటి పరిస్థితులు అనుకూలించవు. ఆర్థిక పరిస్థితి అంత సంతృప్తికరంగా ఉండదు. కుటుంబ, సంతాన విషయాలలో చికాకులు తప్పవు. జీవిత భాగస్వామిద్వారా ధనలాభం ఉంటుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. సంఘంలో గౌరవానికి లోటువుండదు. ముఖ్యమైన పనులలో స్వల్ప ఆటంకాలు ఎదురవుతాయి. ఉద్యోగాలలో వొత్తిడులు పెరుగుతాయి. వ్యాపార వ్యవహారాలు నిరాశకు గురిచేస్తాయి. కాంట్రాక్టులు, ప్రాజెక్టుపనులు తప్పిపోతాయి. దూరపు బంధువులను కలుసుకుం టారు. కీలక విషయాలు తెలుసు కుంటారు. వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు. షేర్ల విక్రయాలు లాభించవు. స్థానచలన సూచనలు, మొదటి వారంలో ఆసుపత్రుల సందర్శనం, విరోధాలు, ప్రయాణాలు, మూడవవారంలో పూజలు, వ్రతాలు, విందు వినోదాలలో పాల్గొంటారు. శుభవార్తలు.

## మకరరాశి

(ఉత్తరాషాఢ,2,3,4 పా॥శ్రవణం,ధనిష్ఠ 1,2పా॥)

ఆర్థిక లావాదేవీలలో ఒడిదుడుకులు.. అవసరాలకు డబ్బు అందక ఇబ్బంది పడతారు. మిత్రుల నుండి సమస్యలు ఎదురవు తాయి. వ్యవహారాలలో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొం టారు. అనుకోని ఖర్చులు, వ్యయ ప్రయాసలు, బంధువులనుండి ముఖ్య సమాచారం అందు తుంది. శాస్త్ర, సాంకేతికపరమైన చర్చలలో పాల్గొంటారు. పనులు శ్రమానంతరం పూర్తి కాగలవు. కుటుంబ పరిస్థితులు అనుకూలించవు. ఇంటర్వ్యూలు, పరీక్షలు నిరాశకలిగిస్తాయి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పదవులు, ఉద్యోగాలకు రాజీనామా చేయవలసి వస్తుంది. ఉద్యోగాలలో కొద్ది మార్పులు ఉంటాయి. వ్యాపారాలలో నష్టాలు, షేర్ల విక్రయాలలో స్వల్పలాభాలు రాగలవు. వాణిజ్య, పారిశ్రామికవేత్తలకు పరీక్షాకాలం. రెండవవారంలో ధన వ్యయం, అనారోగ్యం, ఔషధసేవనం, చివరివారంలో వాహన, కుటుంబసౌఖ్యం. పనులలో విజయం.

## కుంభం

(ధనిష్ఠ 3, 4 పా॥ శతభిష, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥)(ధనిష్ఠ 3, 4 పా॥ శతభిష, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥)

ఇతరుల ప్రోత్సాహంతో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేస్తారు. వ్యవహారాలలో క్రియాశీలపాత్ర పోషిస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు. అనుకున్నది సాధించాలన్న పట్టుదల పెరుగుతుంది. ఆలోచనలు, ప్రయత్నాలు అనుకూలి స్తాయి. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. పెట్టుబడులు సమకూర్చుకుంటారు. వాహనాలు, భవనాలు కొనుగోలు చేసే అవకాశాలున్నాయి. ఉద్యోగబాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నెరవేరుస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో పురోభివృద్ధి ఉం టుంది. పరిశ్ర మలు, వ్యాపార సంస్థల ప్రారంభానికి ఏర్పాట్లు చేసుకుంటారు. విదేశాలనుండి ఆహ్వానాలు అందుతాయి. షేర్ల విక్రయాలలో కొద్దిపాటి లాభాలురాగలవు. విదేశీ పర్యటనలు ఉంటా యి. మొదటివారంలో విందు, వినోదాలు, ఆర్థిక లాభాలు. మూడవవారంలో ధనవ్యయం, చికాకులు, ఆరోగ్యసమస్యలు, స్థానచలనం.

## మీనం

(పూర్వాభాద్ర 4 పా॥ ఉత్తరాభాద్ర, రేవతి)

అగ్రిమెంట్లు రద్దు చేసుకుంటారు. ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా ఉంటుంది. కొత్తరుణాలు, పెట్టుబడుల కోసం అన్వేషిస్తారు. పనులలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో పూర్తి చేస్తారు. పరిశోధనలు, వైజ్ఞానిక విషయాలపై ఆసక్తి చూపుతారు. కోర్టు వ్యవహారాలు, కుటుంబ విషయాలలో ప్రతికూలత బంధువుల నుండి వొత్తిడులు పెరిగి చికాకువరుస్తాయి. పాత మిత్రులను కలుసుకుంటారు, ఉద్యోగ నిర్వహణలో ఆటుపోట్లు ఎదుర్కొంటారు. విదేశాల నుండి ఆహ్వానాలు అందుతాయి. వ్యాపారాలలో నిరాశా నిస్పృహలు చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు ఉంటాయి. పెద్దల సలహాలు పొందుతారు. వివాహ ప్రయత్నాలు నిదానంగా అనుకూలిస్తాయి. షేర్ల విక్రయాలలో తొందరపాటు వద్దు. రెండవవారంలో చికాకులు, ఆర్థిక ఇబ్బందులు. రెండవవారంలో కొత్త మిత్రుల పరిచయం, సంబంధ బాంధవ్యాలు మెరుగుపడతాయి. అవార్డులు, రివార్డులు పొందే సూచనలు ఉన్నాయి.

- సాయి సమీర


**శ్రీరస్తు**

వధూవరుల జాతక చక్రాలు సరితూగుతున్నాయో, లేదో తెలుసుకోవడానికి ఇదే మంచితరుణం. మీ జాతక చక్రాలు (రాశికుండలి) పంపండి. ఉభయుల జాతకాలు కలుస్తున్నాయో, లేదో తెలుసుకోండి. మీ చిరునామా రాసిన పోస్టల్ ఎన్వెలప్ పంపితే జాతక చక్రాలను పోల్చి ఫలితాలను మీ ఇంటికే పంపుతాము.